R. REPUBLIC HINDUSTAN

రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

పేజీలు : 4
వెల : 5/-

సంపుటి : 1 ఆదిలాబాద్ సంచిక : 305 మంగళవారం 15 అక్టోబర్ 2024

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

# మూసీ పోరాటంపై డైలమాలో బీఆర్ఎస్?



" మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ అంశంలో మనం చేస్తున్న పోరాటం కరెక్టేనా.? లేదంటే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఓ ఆందోళన చేయాలి కాబట్టి రోడ్డెక్కుతున్నామా.? మూసీ ప్రక్షాళనపై చేస్తున్న పోరాటంతో మైలేజ్ వస్తుందా..లేక మూసీ మురికి అంటుకుంటుందా.. బీఆర్ఎస్ ఆ టాపిక్‌ను ఎవరూ చేయలేనంత హైలెట్ చేస్తున్నాం. ఇంతకీ అక్కడ బాధితులు ఎవరు.? బడాబాబులు ఎవరు.? మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ కంపు తీస్తామని సర్కార్..ముంపు బాధితుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్.. పెద్దఎత్తున డైలాగ్ వార్ నడుస్తోంది.

హైదరాబాద్

తెల్లారితే ఆందోళన చేస్తున్నామ్. వాళ్ల గొంతై వినిపిస్తున్నామ్. ఆ టాపిక్‌ను ఎవరూ చేయలేనంత హైలెట్ చేస్తున్నాం. ఇంతకీ అక్కడ బాధితులు ఎవరు.? బడాబాబులు ఎవరు.? మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ అంశంలో మనం చేస్తున్న పోరాటం కరెక్టేనా.? లేదంటే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఓ ఆందోళన చేయాలి కాబట్టి రోడ్డెక్కుతున్నామా.? మూసీ ప్రక్షాళనపై చేస్తున్న పోరాటంతో మైలేజ్ వస్తుందా..లేక మూసీ మురికి అంటుకుంటుందా..బీఆర్ఎస్ పార్టీని ఇవే ప్రశ్నలు వెంటాడుతున్నాయట. అసలు ఆందోళనలు అవసరమా అన్న డైలమాలో పడిందట కారు పార్టీ. మూసీ కంపు తీస్తామని సర్కార్..ముంపు బాధితుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్..పెద్దఎత్తున డైలాగ్ వార్ నడుస్తోంది. మూసీ ప్రక్షాళన పేరుతో ఆక్రమణలను తొలగిస్తుండటం దుమారం లేపుతోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ మూసీ నిర్వాసితుల పక్షాన నిలుస్తుంది. తెలంగాణ భవన్‌లో నిర్వాసితులతో సమావేశాలు నిర్వహిస్తూనే..

- మిగతా3లో



## ప్రైవేట్ ఉద్యోగాల్లో వారికి ఉద్యోగాలు

- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి
- ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి
- శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదు
- పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుంది

హైదరాబాద్

సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆవిష్కరించారు ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార

- మిగతా3లో



## కేంద్ర మంత్రికి 'జడ్' కేటగిరి భద్రత

- కేంద్ర ఫుడ్ ప్రోసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు భద్రతను పెంచిన కేంద్రం
- సీఆర్‌పీఎఫ్ బలగాలతో 'జడ్' కేటగిరి భద్రత
- సెంట్రల్ పారామిలటరీ బలగాలకు చెందిన చిన్న టీమ్ ఆయన భద్రతను చూసుకునేది

# గ్రామీణ రోడ్లకు మహార్దశ

- కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.1,377 కోట్లు మంజూరు
- తొలి దశలో రూ.400 కోట్లు విడుదల
- 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్న సర్కార్
- అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడి



హైదరాబాద్


రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి రూ. 1,377 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్నారు. తొలి దశలో రూ.400 కోట్లు విడుదల చేయనున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రూ.1,300 కోట్ల నిధులు విడుదల

- మిగతా3లో



## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

- అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపింది
- పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీక
- కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు
- మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించింది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

- డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌ను వరించిన నోబెల్
- సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై అధ్యయనం
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం నోబెల్ బహుమతి అందజేత

# డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

- క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు
- ఇప్పుడు పనిచేస్తున్న చోటే పనిచేస్తామంటున్న నలుగురు అధికారులు
- తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్
- ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన
- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..




హైదరాబాద్

తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు

- మిగతా3లో

# సిద్ధిఖి హత్య వెనుక

**ముంబై :** ముంబైలోని బాంద్రా ప్రాంతంలో సిద్ధిఖి తన కుమారుడి కార్యాలయం ఎదుట నవరాత్రుల సందర్భంగా టపాసులు కాల్చుతున్నారు. ఆయనకు సమీపంలోనే భద్రత సిబ్బంది ఉన్నారు. ఆయన టపాసులు కాల్చుతుండగా.. వారు ఆ దృశ్యాలను చూస్తూ ఆనందిస్తున్నారు. అందరూ కేరింతలు కొడుతుండగా.. ముగ్గురు వ్యక్తులు అత్యంత వేగంగా ద్విచక్ర వాహనాలపై వచ్చారు. సినిమాల్లో మాదిరిగానే అత్యంత సమీపం నుంచి తుపాకుల ద్వారా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిద్ధిఖి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఒంట్లో నుంచి రక్తస్రావం తీవ్రంగా జరిగింది. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతున్న ఆయన.. ఆరోగ్యం విషమించి కన్నుమూశారు. అయితే ఈ ఘటనలో హర్యానా రాష్ట్రానికి చెందిన కర్నైల్ సింగ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారిస్తున్నారు. అయితే తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కు చెందిన వారమని ఆ నిందితులు ప్రకటించారు. అయితే మూడో నిందితుడు శివకుమార్ ను



పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో ఇంకో వ్యక్తి కూడా ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.సిద్ధిఖి ని హత్య చేయడానికి నిందితులు కొద్ది నెలలుగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఎప్పటికప్పుడు ఈ విషయాన్ని సంబంధించి చర్చలు జరుపుతూ.. సిద్ధిఖి నివాసం, కార్యాలయంపై తీవ్రంగా నిఘా పెట్టారని పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో సిద్ధిఖిని హత్య చేసేందుకు నిందితులకు లారెన్స్ గ్యాంగ్ 50 వేల చొప్పున ముందస్తుగా చెల్లించిందని.. పార్సిల్ విధానంలో మారణాయుధాలను సరఫరా చేసిందని తెలుస్తోంది. ఇక ఇదే ఏడాది ఏప్రిల్ నెలలో లారెన్స్ గ్యాంగ్ బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటివద్ద కాల్పులు జరిపింది. సల్మాన్ ఖాన్ నివాసం ఉండే గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద కాల్పులు జరపడంతో కలకలం నెలకొంది. ఆ ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సల్మాన్ ఖాన్ ఇంటికి వెళ్లారు. ఆయనను పరామర్శించారు. ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని సల్మాన్ ఖాన్ కు హామీ ఇచ్చారు. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే లారెన్స్ గ్యాంగ్ రెచ్చిపోయింది. సల్మాన్ ఖాన్ కు అత్యంత సన్నిహితుడైన సిద్ధిఖిని హతమార్చింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో సల్మాన్ ఖాన్ ఇంటివద్ద.. ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద మహారాష్ట్ర ప్రభుత్వం బందోబస్తు ఏర్పాటు చేసింది. సిద్ధిఖి మరణ వార్త వినగానే సల్మాన్ ఖాన్ బిగ్ బాస్ షూట్ నుంచి అర్ధాంతరంగా బయటికి వచ్చారు.. సిద్ధిఖి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన తర్వాత లారెన్స్ గ్యాంగ్ లో ముఖ్యుడు అన్మోల్ కీలక ప్రకటన చేశాడు.. ఇది ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా ముందు ఉందని సామాజిక మాధ్యమాలలో వ్యాఖ్యానించాడు.

# ఇంకా సాగుతున్న ఆర్జీ కార్ ఆస్పత్రి వ్యవహారం

**కోల్ కత్తా :** ఆర్ జి కర్ ఆస్పత్రిలో జరిగిన దారుణానికి సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని జూనియర్ వైద్యులు ఇప్పటికే నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కు సంబంధించిన వార్తలు దేశవ్యాప్తంగా మీడియాలో ప్రముఖంగా ప్రసారమవుతున్నాయి. దీంతో సోషల్ మీడియా నుంచి మొదలుపెడితే మీడియా వరకు ఈ విషయం చర్చల్లో ఉంటున్నది. ఫలితంగా ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తుంది. ఈ క్రమంలో ఆర్జీ ఆస్పత్రి తో సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన దాదాపు 200 మందికి పైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ముకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మరో 77 మంది వైద్యులు రాజీనామాలు చేసేందుకు సిద్ధమయ్యారు. కోల్ కతా లోని కళ్యాణి జేఎన్ఎం ఆసుపత్రికి చెందిన 77 మంది వైద్యులు వెస్ట్ బెంగాల్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు ఈ మెయిల్ పంపించారు. అందులో రాజీనామా విషయాన్ని ప్రకటిం చారు. అక్టోబర్ 14 వరకు గడువు ఇస్తున్నామని.. ఈలోగా తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే విధులకు రాబోమని హెచ్చరించారు..” జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి ఆరోగ్యం క్షీణిస్తోంది. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని” ఆ వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన మెయిల్ లో ఈ విషయాన్ని వెల్లడించారు. ” మేము పనిచేస్తున్న చోట మానసిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో పని చేయలేకపోతున్నాం. దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపించడం లేదు. హత్యాచారానికి గురైన వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలి. ఆరోగ్య కార్యదర్శి ఎన్. ఎస్ నిగం ను విధుల నుంచి తొలగించాలి. పని చేసే చోట భద్రత చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను అక్టోబర్ 14లోగా పరిష్కరిం చాలి.. లేని పక్షంలో అధికారికంగా మేము మొక్కుమటిగా రాజీనామాలు చేస్తామని” వైద్యులు పేర్కొన్నారు. అయితే ముక్కుమ్మడిగా రాజీనామాలు చేయగా.. వాటిని పలువురు వైద్యులకు బెంగాల్ ప్రభుత్వం శనివారం తిరిగి పంపింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వైద్యులు వ్యక్తిగతంగా రాజీనామా చేయాలని ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఆ రాజీనామాల విషయంలో వైద్యులు కాస్త వెనక్కి తగ్గినట్టు ప్రచారం జరుగుతోంది.ఆ వైద్యురాలి హత్యాచార ఘటన లో మమతా బెనర్జీ వ్యవహరించిన తీరు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. హైకోర్టు, సుప్రీంకోర్టు ఈ కేసులో ఇన్వాల్వ్ కావడంతో.. మమత బెనర్జీకి ఊపిరి తీసుకునే సమయం కూడా లేకుండా పోతుంది. ఇటీవల వైద్యులతో పలు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ అంతగా ప్రయోజనం లేకుండానే ముగిసాయి. ఇక ఇటీవల వైద్యులతో మమత చర్చలు జరిపారు. వాటిని లైవ్ రికార్డ్ చేయడానికి ఒప్పుకున్నారు. వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ప్రభుత్వం నుంచి పరిష్కారానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో.. పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చిం ది. దీంతోపాటు జూనియర్ వైద్యులు నిరసనకు దిగారు. వారికి సీనియర్ వైద్యులు సంఘీభావం చెబుతున్నారు. ఫలితంగా మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎటూ పాలు పోవడం లేదు.

# ఢిల్లీలో రద్దీ ట్యాక్స్...

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా దేశ రాజధాని దిల్లీలో ప్రజలు చాలా కాలంగా రద్దీ రోడ్లతో ఇబ్బం దులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ఇప్పటివరకు పెద్దగా పరిష్కారం దక్కలేదు. ఈ నేపథ్యంలో దిల్లీ ప్రభుత్వం ‘ట్యాక్స్’ ఆలోచనతో ముందుకొచ్చింది. ఈ ‘దిల్లీ కంజెషన్ ట్యాక్స్’ ప్రకారం.. రద్దీ సమయంలో, ఎంపిక చేసిన రోడ్డు మీద మీరు ప్రయాణిస్తే అదనంగా- కొత్త ట్యాక్స్ కట్టాల్సి వస్తుంది! ఇలా చేస్తే, ట్రాఫిక్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రద్దీ సమయాల్లో నిర్దేశిత రహదారులను ఉపయోగించినం దుకు డ్రైవర్లకు ఛార్జీలు వసూలు చేసే వ్యూహాన్ని రూపొందిస్తున్నామని రవాణా శాఖ ప్రత్యేక కమిషనర్ షహజాద్ ఆలం తెలిపారు.రవాణా నిర్వహణకు కొత్త నిధుల కేటాయింపు జరుగుతోంది. మేము పనిచేస్తున్నదాన్ని ‘రద్దీ ధర(కంజెషన్ ప్రైజింగ్)’ అని పిలుస్తున్నాము,” అని ఆలం చెప్పారు.ఇందుకోసం ప్రయోగాత్మకంగా దిల్లీ సరిహద్దుల్లోని 13 కీలక ప్రాంతాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టు చేపట్టారు.దిల్లీలో సదరు “రద్దీ పన్ను” ప్రతిపాదన కొత్త విషయం కాదు. 2018లో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్ తొలిసారి ఈ ప్రతిపాదన చేశారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అధికంగా ఉండే రోడ్లపైకి ప్రవేశించే వాహనాలకు ఛార్జ్ వసూలు చేయాలని ఆయన ప్రతిపాదించారు.ట్రాఫిక్ని సులభతరం చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం ఈ ప్రయోగం ముఖ్య లక్ష్యం. నాడు.. ప్రభుత్వం నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు, ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు ప్రజల అభిప్రాయాన్ని కోరుతామని బైజల్ పేర్కొన్నారు. ఐటీఓ కూడలి, మెహ్రౌలి-గుర్గావ్ రోడ్డు సహా 21 హై ట్రాఫిక్ ప్రాంతాలను పన్నుకు అవకాశం ఉన్న ప్రాంతాలుగా ఆ సమయంలో దిల్లీ ప్రభుత్వం గుర్తించింది.2017లో పార్లమెంటరీ కమిటీ కూడా రాజధానిలో రద్దీగా ఉండే




ప్రాంతాలపై టోల్ విధించాలని సిఫార్సు చేసింది.బెంగళూరులో జనసాంద్రత ఎక్కువగా ఉండే రోడ్లపై ట్రాఫిక్ని తగ్గించడానికి ‘రద్దీ పన్ను’ విధించాలని అధికారులకు ఇటీవలే ఒక నివేదిక సూచించింది.కర్ణాటక దశాబ్దం - 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి రోడ్ మ్యాప్ అనే శీర్షికతో కర్ణాటక ప్రణాళికా విభాగం, పరిశ్రమ బృందం ఇచ్చిన నివేదిక, రద్దీ సమయాల్లో నగరంలోకి ప్రవేశించే మినహాయింపు లేని వాహనాల నుంచి పన్ను వసూలు చేయడానికి ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థను ఆ నివేదిక ఉపయోగించాలని సూచించింది.ప్రజారవాణాను మెరుగుపర చడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, జీవన నాణ్యతను పెంచడానికి ఈ ఆదాయాన్ని ఉపయోగించవచ్చని తెలిపింది. సింగపూర్, లండన్, స్టాక్హోమ్ వంటి నగరాలు ట్రాఫిక్ని నిర్వహించడానికి, రద్దీని తగ్గించడానికి ఇలాంటి పన్నులను విజయవంతంగా అమలు చేశాయి.మరి ఈ కంజెషన్ ట్యాక్స్ మీద మీ ఒపీనియన్ ఏంటి? ఇది అమల్లోకి వస్తే ప్రజలపై మరింత భారం పడినట్టు అవుతుందా? లేక నిజంగానే ట్రాఫిక్ కంట్రోల్ అవుతుందా?

## దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా ఘర్షణ..
## కాల్పుల్లో ఒకరు మృతి, చెలరేగిన హింస


లక్నో: దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్ల దాడులు, కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించగా పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులు చెలరేగిపోయి హింసకు పాల్పడ్డారు. ఒక హాస్పిటల్, పలు షాపులను ధ్వంసం చేశారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. (%దీుప్రశ్రీఖుఅఎిష్ట్ర జఅశ్రీశ్రీవఅఎివ%) దీంతో పోలీసులు టియర్ గ్యాస్‌షెల్స్ ప్రయోగించి పరిస్థితిని అదుపుచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా మహసీ ప్రాంతం మీదుగా ఊరేగింపు సాగింది. పెద్దగా మ్యూజిక్ ప్లే చేయడంపై ఒక వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వాగ్వాదం జరుగడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఊరేగింపులో పాల్గొన్న వారిపై రాళ్లు రువ్వడంతో పాటు కాల్పులు జరిపారు. 22 ఏళ్ల హిందూ యువకుడు మరణించగా పలువురు గాయపడ్డారు. కాగా, ఆందోళనకు దిగిన వ్యక్తులు విధ్వంసానికి పాల్పడ్డారు. పలు షాపులు, ఒక హాస్పిటల్‌ను ధ్వంసం చేశారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ అల్లర్ల నేపథ్యంలో దుర్గా మాత విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం నిలిచిపోయింది. మరోవైపు ఈ ఘర్షణలకు సంబంధించి 30 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పులు జరిపి వ్యక్తిని సల్మాన్‌గా గుర్తించి అరెస్టు చేశారు.

## లారెన్స్ గ్యాంగ్ హిట్‌లిస్టులో
## కమెడియన్ మునావర్ ఫరూఖీ



హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హాస్యనటుడు మునావర్ ఫరూఖీని కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తమ హిట్‌లిస్టులో చేర్చుకున్నట్లు తేలింది. మునావర్ ఫరూఖీని అంతమొందించేందుకు సెప్టెంబర్‌లోనే బిష్ణోయ్ గ్యాంగ్ ప్లాన్ చేసిందని, కానీ తృటిలో అతడు తప్పించుకున్నాడని తాజా విచారణలో వెల్లడైంది. మునావర్ ఫరూఖీని మట్టుబెట్టి లారెన్స్ బిష్ణోయ్ తనకు తానుగా ‘హిందూ అండర్ వరల్డ్ డాన్’గా ముద్ర వేయించుకోవాలని అనుకున్నట్లు తెలిసింది. గత సెప్టెంబర్‌లో మునావర్ ఫరూఖీ ముంబై నుంచి విమానంలో ఢిల్లీలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా.. అదే విమానంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు అనుచరులు ఫరూఖీని అనుసరించారు. ఢిల్లీలో ఫరూఖీ బసచేసే హొటల్‌లోనే గదులు కూడా బుక్ చేసుకున్నారు. అయితే మునావర్‌పై దాడి గురించి ముందే ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి పోలీసులకు నివేదిక అందడంతో.. అతడిని అప్పటికప్పుడు ముంబైకి తరలించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అప్పుడు తప్పించుకున్నా మునావర్ ఫరూఖీ ఇప్పటికీ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్టులో ఉన్నట్లుగా పోలీసుల తాజా దర్యాప్తులో తేలింది. అదునుచూసి మునావర్‌ను చంపేందుకు గ్యాంగ్ ప్రణాళిక రచించినట్లుగా ముంబై పోలీసులు గుర్తించారు. దాంతో ఫరూఖీకి పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య తర్వాత ముంబై తీవ్ర కలకలానికి గురైంది. ఈ హత్యకు సంబంధించి ఇప్పటికే పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. ఇక పోలీసుల విచారణలో విస్తుగొల్పే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బిష్ణోయ్ గ్యాంగ్ లిస్టులో సిద్ధిఖీ కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీ కూడా ఉన్నట్లు తేలింది. హిట్‌లిస్టులో ఉన్న మరికొందరి పేర్లు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ అండర్ వరల్డ్ డాన్ కావాలనే కోరికతోనే బాబా సిద్ధిఖీని చంపినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

## ముంబై వెళ్లేవారికి గుడ్‌న్యూస్..
## కార్లు, ఎస్‌యూవీలకు టోల్ ఛార్జీ లేదు




అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముంబై వాసులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గుడ్‌న్యూస్ చెప్పారు. ముంబైలోకి ప్రవేశించే లైట్ మోటార్ వెహికల్స్‌కు టోల్‌ను మినహాయిస్తూ మహారాష్ట్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. ఈ రోజు (అక్టోబర్ 14) అర్ధరాత్రి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతోంది. ఈ చట్టం ప్రకారం ముంబైలోకి ప్రవేశించే కార్లు ఎస్‌యూవీలకు మాత్రమే ఈ టోల్ మినహాయింపు లభిస్తుంది. బస్సులు, లారీలు, ట్రక్కులు వంటి హెవీ వెహికల్స్‌కు మాత్రం ఎలాంటి మినహాయింపూ ఉండదు. ఈ నిర్ణయం ముంబై వాసులకు పెద్ద ఉపశమనం కలిగించబోతోంది ముంబై మహానగరానికి అన్ని వైపులా కలిపి మొత్తం ఐదు టోల్ గేట్స్ ఉన్నాయి. వీటి ద్వారా సిటీలోకి ఎంటర్ అయ్యే కార్లు, ఎస్‌యూవీ వాహనదారులు ఇకపై టోల్ ఫీజ్ కట్టనక్కర్లేదు. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల నుంచి ఈ నిర్ణయం అమలు కాబోతోంది. ముంబై నగరానికి వెళ్లే చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఈ నిర్ణయం చాలా ఉపయోగపడనుంది. దీంతో వారంతా సీఎం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. ఇప్పటికే జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో విపక్షాలు పై చేయి సాధించడంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని షిండే వర్గం కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల్ని ఆకట్టుకునేందుకు మహాయుతి కూటమి రకరకాల ప్లాన్లు వేస్తోంది. కాగా, నవంబర్ 26వ తేదీతో మహారాష్ట్ర ప్రస్తుత ప్రభుత్వానికి ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాబోతోంది. మహారాష్ట్రలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ సిద్ధమవుతున్నట్టు సమాచారం.

## హర్యానా ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత..
## కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజీనామా



**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిన సంగతి తెలిసిందే. దీంతో పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు కాంగ్రెస్ హర్యానా ఇన్‌చార్జ్ దీపక్ బబారియా తెలిపారు. ఈ నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేసినట్లు సోమవారం ఆయన ప్రకటించారు. ‘హర్యానా ఫలితాలు వెలువడిన మరుసటి రోజే రాజీనామా లేఖను పార్టీ హైకమాండ్‌కు పంపించా. అధిష్టానం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ పదవిపై అత్యాశతో లేను. హర్యానా ఎన్నికల ఫలితాలు ఊహించలేనివి. సుమారు 15 స్థానాల్లో బీజేపీ సూచనల మేరకు ఈవీఎంల దుర్వినియోగం జరిగింది’ అని మీడియాతో అన్నారు. కాగా, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే అక్టోబర్ 8న వెలువడిన ఫలితాల్లో బీజేపీ ఊహించని విజయం సాధించింది. 90 స్థానాలకు గాను 48 స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంది. ప్రభుత్వం ఏర్పాటుకు మెజారిటీ మార్క్ 46. అయితే కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది. మరోవైపు 1966లో హర్యానా ఆవిర్భవించినప్పటి నుంచి ఏ పార్టీ కూడా వరుసగా మూడోసారి విజయం సాధించలేదు. అయితే వరుసగా మూడోసారి గెలిచిన బీజేపీ ఈ చరిత్రను తిరగరాసింది. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి




ఆర్థిక శాస్త్రంలో ముగ్గురిని నోబెల్ బహుమతి వరించింది. డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌కు 2024 సంవత్సరానికి గాను నోబెల్ బహుమతిని ప్రకటించారు. సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై నిర్వహించిన అధ్యయనానికి గానూ వీరికి నోబెల్ దక్కింది. ఈ నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ఈ అవార్డును ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం అందజేస్తున్నారు.

# మూసీ పోరాటంపై డైలమాలో బీఆర్ఎస్?

-మొదటిపేజీ తరువాయి

మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ఇప్పటికిప్పుడు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి మూసీ ప్రక్షాళన చేస్తారని..ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. అంతేకాదు మూసీ నిర్వాసితులను ఉన్నఫలంగా పంపిచేస్తే వాళ్లు ఎక్కడికి వెళ్తారని, వారికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ భరోసా ఇస్తోంది.నిర్వాసితుల ఇళ్లపై బుల్డోజర్ వాలితే ఊరుకోమని.. ఏ రాత్రి ఫోన్ చేసినా వస్తామని చెబుతూ భరోసా ఇస్తున్నారు. అయితే మూసీ ప్రక్షాళనపై పోరాటం కరక్టేనా అన్న డైలమాలో పడిందట బీఆర్ఎస్. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఒక ఆందోళ చేయాలన్న దాంట్లో మూసీపై పోరాటం చేస్తున్నామా అని బీఆర్ఎస్ నేతలు ఆలోచిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. మూసీ ప్రక్షాళనలో భాగంగా దాదాపు 16వేల ఆక్రమణలు తొలగిస్తున్నా.. అందులో మెజార్టీ జనం పేద వర్గాల వారే. వారందరికీ డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని రేవంత్ సర్కార్ చెబుతోంది.ఇదే అంశం బీఆర్ఎస్ నేతలను సందిగ్ధంలో పడేసిందట. మూసీ ఆక్రమణదారుల్లో వేలాది మందికి మంచే జరుగుతుండగా తక్కువ మందికి మాత్రమే నష్టం జరుగుతోందన్న విషయాన్ని ఆలస్యంగా గ్రహించారట. మెజార్టీ పేదలకు మంచి జరిగే కార్యక్రమాన్ని అడ్డుకుని, వందల మంది కోసం ఆందోళన, పోరాటం చేస్తే రాజకీయంగా మైలేజ్ వస్తుందా రాదా అన్న డైలమాలో పడ్డారట బీఆర్ఎస్ నేతలు. అందుకే మూసీ ప్రక్షాళనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని ప్రకటించిన కేటీఆర్..పునరాలోచనలో పడ్డారన్న టాక్ వినిపిస్తోంది.మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడే ప్లాన్ చేసి అధికారిక ఉత్తర్వులు కూడా ఇచ్చారని కాంగ్రెస్ పెద్దలు ఆధారాలతో సహా వివరిస్తున్నారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తే మంచి పని, అదే మేము చేస్తే తప్పవుతుందా అని సీఎం రేవంత్ సహా మంత్రులు ఎదురుదాడికి దిగడంతో బీఆర్ఎస్ నేతలు డైలమాలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో కాస్త సర్దుకున్న బీఆర్ఎస్ నేతలు..తాము కేవలం 17వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు ప్లాన్ చేస్తే..ఇప్పుడు ఏకంగా లక్ష కోట్లపైగా ఎందుకు ఖర్చు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు.మూసీ ప్రక్షాళన వెనక ఏదో అవినీతి దాగి ఉందని ఆరోపిస్తున్నారు గులాబీ లీడర్లు. అయితే మూసీపై ఎంత పోరాటం చేసినా, ఎన్ని నిరసనలు చేపట్టినా తమకు అంత మైలేజీ రావడం లేదన్న చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో మొదలైందని తెలుస్తోంది. ఇంతకీ మూసీపై మనం చేస్తున్న పోరాటం సరైనదేనా అన్న సందేహం కూడా వ్యక్తం అవుతోందట. మనం అధికారంలో ఉన్నప్పుడు చేయాలనుకున్న పనిని ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ చేస్తోందని..మూసీ బాధితుల కోసం ఆందోళన చేస్తున్నా అది పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదన్న థాట్‌లో పడిపోయారట గులాబీ నేతలు.

# అంతా ఆయన వల్లే...

హైదరాబాద్, : ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కాటా ఆమ్రపాలి, వాణి ప్రసాద్, ప్రశాంతి, రోనాల్డ్ రాస్, ఐపీఎస్ అధికారులు అంజనికుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరు వెంటనే రిలీవ్ కావాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇక తెలంగాణ కేడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు శ్రీజన, హరి కిరణ్, శివశంకర్ ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్నారు. అయితే వీరంతా తమ క్యాడర్ మార్చాలని గతంలో కేంద్రంలోని అంతర్గత వ్యవహారాల శాఖకు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉంది. అయితే దీనిపై వెంటనే తుది నిర్ణయం తీసుకోవాలని ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.. ఈ క్రమంలో దీపక్ కండేకర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ ఏడాది జూలైలో ఢిల్లీ వెళ్లారు. తాము క్యాడర్ మార్పు కోరుకుంటున్న నేపథ్యంలో? కమిషన్ ఎదుట తమ వాదనలు వినిపించారు. వారు చేసిన ప్రతిపాదనలను కమిషన్ తిరస్కరించిందని తెలుస్తోంది. అందువల్లే తాము లేఖలు పంపించామని కేంద్రం వెల్లడించింది. రిలీవ్ కావలసిన అధికారులు ఈనెల 16 లోగా.. వారికి బదిలీ జరిగిన రాష్ట్రాలలో రిపోర్ట్ చేయాలి. కొంతమంది ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు తెలంగాణలో పనిచేస్తుండగా.. వారు ఆంధ్రప్రదేశ్ వెళ్ళడానికి ఆసక్తి చూపించడం లేదు. వారు తమకు ఉన్న రాజకీయ పలుకుబడితో తెలంగాణ రాష్ట్రంలోనే పనిచేయడానికి మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోందిరాష్ట్ర విభజన సమయంలో ఆల్ ఇండియా స్టేట్ సర్వీస్ అధికారులకు కేంద్రం పక్క రాష్ట్రంలో పనిచేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే వారంతా కూడా తెలంగాణలో పనిచేస్తున్నారు. కొంతమంది తెలంగాణ కేడర్ అధికారులు ఆంధ్రలో పనిచేస్తున్నారు. అయితే వీరంతా




కూడా 16 లోపు సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రకారం ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, ప్రశాంతి, వాణి ప్రసాద్, వాకాటి కరుణ, ఐపీఎస్ కు అంజని కుమార్, అభిలాష ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి పనిచేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ కొంతమంది అధికారులు ఆంధ్రప్రదేశ్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందులో 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన సృజన విజయవాడ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శివశంకర్ కడప కలెక్టర్ గా పని చేస్తున్నారు. 2009 హరి కిరణ్ ఏపీ ప్రజారోగ్య శాఖ సంచాలకుడిగా పనిచేస్తున్నారు.. 2010 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్నారు. 1995 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వాణి ప్రసాద్ అటవీశాఖ సెక్రటరీగా పనిచేస్తున్నారు. 2004 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన వాకాటి కరుణ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో సెక్రటరీగా పనిచేస్తున్నారు. అయితే తెలంగాణ కేడర్ కు తమన కేటాయించాలని ఏపీకేడర్ ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు రావత్, అనంతరామ్ ను విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది. దసరా అనంతరం ఆలిండియా సర్వీస్ అధికారులను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేస్తుందని సమాచారం.

# కొండా రాజీనామా లేనట్టే...

వరంగల్ : తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ ఓ చిన్న సునామినే సృష్టించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా రేగిన దుమారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసే ఆరోపణల క్రమంలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో అసలు వివాదం ప్రారంభమయింది. రాజకీయాలతో సంబంధం లేని సినీ కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై ఇండస్ట్రీ ఘాటుగా స్పందించింది. అయితే తర్వాత కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. కానీ వివాదం మాత్రం కొనసాగుతోంది. కొండా సురేఖపై నాగార్జున రెండు పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు ఆ అంశానికి ప్రాధాన్యత లేదని కోర్టుకు చేరిందని ఇక రాజకీయం ఏమీ లేదని కాంగ్రెస్ తేల్చేసోంది. సురేఖతో రాజీనామా చేయించాలని హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు సూచనలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. ప్రియాంకా గాంధీ అక్కినేని అమలతో మాట్లాడారని కూడా చెప్పుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కొండా సురేఖను రాజీనామా చేయాలని అడిగినట్లుగా లేదని కనీసం మందలించినట్లుగా కానీ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. పైగా కొండా సురేఖ ఒంటరి కాదని ఆమెను అదే పనిగా టార్గెట్ చేస్తే మేమంతా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగానే హెచ్చరికలతో కూడిన ప్రకటనలు చేశారు.



ఆ తర్వాత నాగార్జునపై కబ్జా కేసు కూడా నమోదు అయింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కొండా సురేఖకు కాంగ్రెస్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిందని స్పష్టమవుతోదంని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా స్పందించలేదు. కానీ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఓ మీడియా సమావేశంలో పరోక్షంగా స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను కామెడీ చేశారు. పరువు నష్టం దాఖలు చేశారట.. పరువు నష్టం పిటిషన్ అని ఎద్దేవా చేసే ప్రయత్నం చేశారు. ఆ ప్రకారం చూస్తే కొండా సురేఖ విషయంలో రేవంత్ రెడ్డి ఏ మాత్రం అసంతృప్తికి గురి కావడం జరగలేదని ఆమెకు పూర్తి స్థాయిలో సపోర్టుగా ఉన్నారని అర్థమవుతుంది. నిజానికి ఇలాంటి రాజకీయ వివాదాలు వచ్చినప్పుడు సొంత పార్టీ నేతలకు నైతికంగా మద్దతుగా నిలకవకపోతే పార్టీ నేతల్లో స్థైర్యం తగ్గిపోతుంది. తమపై విపక్షాలు ఏదైనా వివాదాలు సృష్టించినా ఇంతేనా అనుకుంటారు. అదే సమయంలో విపక్ష పార్టీలకు బలం వస్తుంది. అలాంటి వివాదాలను మరిన్ని తెరపైకి తెస్తారు. ఈ రాజకీయంపై రేవంత్ రెడ్డికి స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ ట్రాప్‌లో పడలేదని చెబుతున్నారు. నాగార్జున విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి సానుకూల అభిప్రాయం లేదు. బీఆర్ఎస్ నేతలతో నాగార్జునకు మంచి సంబంధాలు ఉన్నాయనేది బహిరంగరహస్యం. ఆయన ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్థిక వనరుల పంపిణీలో ఒక టూల్ అని గట్టిగా నమ్ముతారు. అందుకే కొండా సురేఖ వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దగా స్పందించలేదు. సురేఖకు నైతిక మద్దతు అందించారు. కొండా సురేఖకు అండగా ఉండటంలో రేవంత్ పర్ ఫెక్ట్ స్ట్రాటజీని పాటించారని కాంగ్రెస్ వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయి.

# రోజుకు 110 కోట్ల మద్యం

హైదరాబాద్ : తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గత 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. గతేడాది అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.800 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా....ఈ ఏడాది 10 రోజుల్లో గతంలో కుంటే 6.55 శాతం మద్యం అదనంగా లాగించేశారని గణాంకాలు చెబుతున్నాయి.

## ప్రైవేట్ ఉద్యోగాల్లో వారికి ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు. సుహాసిని –హెల్ప్ లైన్ అడ్మినిస్ట్రేటర్, ఎం. లక్ష్మీ –ఐ టి సూపర్‌వైజర్, కాల్ ఆపరేటర్లుగా మామిడి లావణ్య, కే. లలిత, పార్వతమ్మ , మేడి శ్రీకాంత్, కే. నాగలక్ష్మి, ఎం. రజిత, సిహెచ్ సుమిత్ర తదితరులు.

## గ్రామీణ రోడ్లకు మహర్ధశ

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ పదవీ కాలం ముగిసినప్పటికీ గౌరవ వేతనాలను కూడా పూర్తిగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మంథని నియోజకవర్గంలో మానేరుపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి 97.91కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

## రోజుకు 110 కోట్ల మద్యం

హైదరాబాద్ : తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

# సన్న వడ్లకు కష్టకాలం

**మహబూబ్‌నగర్ :** వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతిక అందుబాటులోకి వస్తున్నా వాటి పట్ల రైతుల్లో అవగాహణ కల్పించటంలోనే తగిన వేగం అందుకోలేక అధికార యంత్రాగం ఆపసోపాలు పడుతోంది. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు అందించటంలో వెనుకబడుతోంది. రాష్ట్రంలో తొలిసారి ధాన్యం గింజల కొలతల ప్రక్రియ రైతుల్లో భయాలను పుట్టిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో నేలల స్వభావం ,వాతావరణం తదితర అంశాల వల్ల ధాన్యం గింజ సైజులో కొద్దిగా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని , అటువంటి రకాలను సన్నధాన్యంగా గుర్తించకపోతే నష్టపోతామన్న సందేహాలు రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి. బియ్యం గింజల కొలతల ప్రక్రియ పట్ల వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖలకు చెందిన వాటిలో ఏవి ఇంతవరకూ రైతుల్లో సరైన అవగాహన కల్పించలేకపోయాయి. రాష్ట్ర వ్యవసాయరంగం చరిత్రలో ఇప్పటివరకూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు ..వాటి గ్రేడ్‌లను బట్టి నిర్ణయిస్తూ వచ్చారు. ఏగ్రేడ్ ,కామన్ గ్రేడ్ రకాలుగానే ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తూ వస్తోంది. ఏ గ్రేడ్ రకానికి కామన్ గ్రేడ్ కంటే 20రూపాయల మేరకు అధికంగా ధర చెల్లించేవారు. ఇక సన్నరకం ధాన్యం అయినా , దొడ్డు రకం ధాన్యం అయితే ఇదే గ్రేడ్‌ల కిందే కొనుగోలు జరిగేవి. సన్నరకం ధాన్యం అధికంగా ప్రైవేటు వ్యాపారులే కాస్తో కూస్తో అధికంగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుండటంలో ఈ రకం ధాన్యం కూడా ధాన్యం సేకరణ కేంద్రాలకు తక్కవగానే వచ్చేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సన్నరకాల వరిసాగును ప్రొత్సహిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సన్నరకాలు పండించే రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ రకాలకు రూ.2300 ధరను ప్రకటించింది. కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే ధరలతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బిపిటి ,ఆర్ఎన్ఆర్, 15048, హెచ్ఎంటిసోనా , జై శ్రీరాం తదితర 33వరిరకాలను సన్నరకం ధాన్యాలుగా గుర్తించి ఆ మేరకు ఈ రకాలకు మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ ప్రకటించింది. చిన్న చిన్న వస్తువుల కొలతలు నిర్ధారించే కాలిపర్స్ సాయంతో సన్నధాన్యం గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గ్రెయిన్ కాలిపర్స్ ద్వారా ఈ కొలతలను నిర్వహించనున్నారు. రైతులు బస్తాల్లో తెచ్చిన ధాన్యం నుంచి పరీక్ష నిమిత్తం పది గింజలను తీసుకుంటారు .ఈ గింజల



పొట్టు తీసిన తర్వాత బియ్యం గింజను గ్రేయిన్ కాలిఫర్స్ సాయంతో కొలత వేస్తారు .గింజ పొడవు 6 మిల్లీమీటర్లు మించరాదు. అదే విధంగా గింజ వెడల్పు 2మి.మి మించకుండా ఉంటే వాటిని సన్నరకంగా పరిగణిస్తారు. బియ్యం గింజ పొడవు వెడల్పు నిష్పత్తి 2.5 కటే ఎక్కువ ఉంటే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. బియ్యంలో తేమ కూడా 17శాతం లోపే ఉండాలి. ఈ పరీక్షలకు నిలిచిన ధాన్యం మాత్రమే సన్నరకంగా ఎంపిక చేసి వాటికి మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ కలిపి మొత్తం రూ.2820 ప్రభుత్వం ఆ రైతుకు చెందిన బ్యాంకు ఖాతాకే నిధులు జమ చేస్తుంది. తొలిసారి సన్న రకం ధాన్యం సేకరణను ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుండటంతో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతె వాటిని వెంటనే పరిష్కరించేందకు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. మండల స్థాయిలో కమిటీలను నియమించింది. తాసిల్దార్ , ఎంపిడివో, ఎస్ఐ, ఏఈవో, ఐకెపి ఎపిఎంవో, పిఏసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, మెప్మా సిఈవోలను ఈ కమిటీల్లో సభ్యులుగా నియమించింది. ఈ కమిటిలకు ఇప్పటికే ప్రాధమిక స్థాయిలో అవగాహణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు. రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ కింద అన్ని రకాల పంటలు కలిపి మొత్తం కోటి 29లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. ఇందులో 65.49లక్షల ఎకరాల్లో వరి సాగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల పంట పొలాలు పరిశీలించింది. రైతు పేరు, అధార్ నెంబర్, పొలం సర్వే నెంబర్ , సాగు చేసిన పంట, పంటలో విత్తన రకం ,విస్తీర్ణం తదితర అంశాలను ఈ క్రాప్ పోర్టల్ ద్వారా నమోదు చేశారు. రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు, వ్యవసాయ మార్కెట్లకు తీసుకుని వేళితే ముందుగా వ్యవసాయాశాఖ అధికారుల ద్వారా ఈ క్రాప్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి. అందులో ఆ రైతు పంటకు సబంధించిన అన్ని వివరాలు పొందు పరిచి ఉంటాయి. ప్రభుత్వం ఖరీఫ్ ధాన్యంలో 91లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. అందులో 50లక్షల టనులు సన్నరకం ధాన్యమే వస్తుందని అంచనా వేసి ఆమేరకు కొనుగోలు ప్రణాళికలను సిద్ధం చేసింది. ధాన్యం నుంచి గింజలను తీసి శాంపిల్ కింద బియ్యం గింజలను కొలిచే క్రమంలో ఈ క్రాప్ ధృవీకరణ పత్రం కూడా ప్రామాణికంగా మారనుంది. రైతులు తాము పండించిన ధాన్యం శాంపిళ్ల పరీక్షలో తేడాలు వస్తే ఒకటికి నాలుగు సార్లు ధాన్యం గింజలను పరీక్షకు పెట్టి ఈ క్రాప్ పత్రాన్నికూడా ఆధారంగా చూపాలని అధికారులు సూచిస్తున్నారు.

# దసరా పోయింది... దీపావళికైనా

**నిజామాబాద్ :** సార్ మంత్రి అవుదామనుకుంటున్నా. ఆగవయా నువ్వొకడివి. అసలే అధిష్టానం ఒప్పుకుంట లేదు. సార్ ఇప్పుడేమైంది. మంచిరోజులు లేవయా బాబు. సార్ దసరా వచ్చేసింది. మనం అధికారంలోకి వచ్చి కూడా ఏడాది కాబోతుంది. అమాత్య అదృష్టం ఎప్పుడు. అమాస అడ్డమొస్తుంది. దీపావళి అయిపోని అధిష్టానం ఒప్పుకుంటే అప్పుడు చూద్దాం. అవునా సార్.. ఇంకెన్నాళ్లు ఈ ఎదురుచూపులు. మేము ఈశ్వర్‌కి శపథ్ లేతాహు అని అనేదెప్పుడు అని నిరుత్సాహంలో ఉన్నారట ఆశావాహులు. అమాత్య పదవి రేసులో ఉన్నోళ్లు ఓవైపు డ్రీమ్స్‌లో.. మరోవైపు డైలమాలో ఉన్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తిన నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి.. సల్లబడిపోతారు. ఇట్ల ఐదారు సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే గప్పుడాయని..విస్తరణ జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. అయితే దసరా పండుగ మరోసారి ఆశావాహుల్లో ఆశలు రేపింది. కానీ ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేదన్న సంకేతాలు ఇచ్చిందట అధిష్టానం. దీంతో దీపావళి తర్వాతే క్యాబినెట్ ఎక్స్ పాన్షన్ ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది. ఇంకేముంది అమాత్య బెర్తులు ఆశిస్తున్న వారంతా ఒక్కసారిగా నీరుగాపోయారని తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై చాలామంది ఎమ్మెల్యేలు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి తమకు మంత్రి పదవి దక్కడం ఖాయమని తమ అనుచరులతో దీమాగా చెప్తున్నా రట. కొంతమంది ఎమ్మెల్యేలు అయితే తమకు అనుకూలంగా మీడియాలో పెద్ద ప్రచారం కూడా చేయించుకుంటున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి..తమకు మంత్రి పదవి ఖాయమన్నట్లుగా ఫీలవుతున్నారట. సీఎం ఢిల్లీ టూర్ అప్డేట్స్‌పై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా అని సమాచారం తెలుసుకుంటు న్నారట. ఇలా రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న నేతల పరిస్థితి ఇలానే ఉంటోంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడం, ఎమ్మెల్యేలు ఎదురుచూసి సల్లబడిపోవడం కామన్ అయిపోయింది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ



పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట. అయితే ఈ మధ్య ఢిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డికి.. దీపావళి తర్వాతే క్యాబినెట్ విస్తరణపై ఆలోచిస్తామని ఏఐసీసీ పెద్దలు సంకేతాలిచ్చినట్లు టాక్. ఈ విషయం తెలిసిన ఆశావాహులంతా నిరాశకు గురైనట్లు పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. అసలు మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది కాంగ్రెస్ నేతలెవ్వరికి అంతుపట్టడం లేదు. ఎందుకు కాంగ్రెస్ అధిష్టానం క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదని తలలు పట్టుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధిష్టానం పెద్దలతో పలు మార్లు సంప్రదింపులు జరిపినా ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ఆవేదన చెందుతున్నారట. ఇక ఇప్పుడు దీపావళి పండగ తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో మళ్లీ యథావిధిగా ఎవరి స్థాయిలో వాళ్లు మంత్రివర్గంలో చోటు కోసం లాబీయింగ్ మొదలుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిపోయింది. డిసెంబర్ వస్తే ఏడాది అవుతుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటవుతుందనే మాట వినిపించినా అది కార్యరూపం దాల్చలేదు. మూడు నెలలుగా మంత్రివర్గ విస్తరణపై ఎన్నో ఊహాగానాలు కొనసాగుతున్నాయి. శ్రావణ మాసం అయిపోయింది. దసరా కూడా గడిచిపోయింది. ఇక దీపావళికి అయినా అమాత్య ఆశలు నెరవేరుతాయా లేదా అన్నది డౌట్‌గానే ఉందన్న చర్చ జరుగుతోంది.

## బఫర్ జోన్, ఎఫ్.టీఎల్‌లో గుర్తించేది ఎలా...

**హైదరాబాద్ :** హైడ్రా వ్యవస్థ తర్వాత హెచ్ఎండీఏ పరిధిలో ఇళ్లు, ప్లాట్లు కొనే విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు ఊఓఆం ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ లాంటి పెద్దపెద్ద నగరాల్లో స్థలాలకు, ఇళ్లకు, ఫ్లాట్లకు భారీగా డిమాండ్ ఉంటుంది. శివారు ప్రాంతాల్లో కూడా ఇదే రేంజ్ ఉంటుంది. అయితే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల్లో, నాలాల్లో, అటవీ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి విక్రయిస్తుంటారు. ఇలాంటి వాటిని కొని చాలా మంది నష్టపోతుంటారు. చెరువులు, నాలాల రక్షణే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. చెరువులు, నాలాల పరిధిలో నిర్మించిన ఇళ్లను కూల్చివేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది ఇళ్లు లేదా స్థలాలు కొనుగోళ్లు చేసే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యమంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ వివరాలు తెలుసుకోవాలి. ఈ వివరాలను సింపుల్ గా తెలుసుకునేందుకు వీలుగా ఊఓఆం ఏర్పాట్లు చేసింది. హెచ్ఎండీఏకు చెందిన వెబ్‌సైట్‌లోకి వెళ్లి చెరువుల వివరాలతో పాటీ ఎఫీటీఎల్, బపర్ జోన్ మ్యాప్ లను పొందవచ్చు. ఫలితంగా ఓ అంచనాకు రావొచ్చు. పైన పేర్కొన్న వెబ్ సైట్ లోకి వెళ్తే? జిల్లా, మండలం, గ్రామం సెలెక్ట్ చేసుకోవాలి. సర్వే నంబరును ఎంట్రీ చేస్తే ఆ ఊరిలోని అన్ని చెరువుల వివరాలు తెలుసుకోవచ్చు. ఎఫ్‌టీఎల్ కాలమ్ కూడా ఉంటుంది. క్లిస్ చేస్తే మ్యాప్ ఓపెన్ అవుతుంది. వెబ్ సైట్ లో క్యాడస్ట్రల్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేస్తే మరో మ్యాపు ఓపెన్ అవుతుంది. దీంతో ఆ చెరువు ఏయే సర్వే నంబర్ల పరిధిలో ఉందో తెలుస్తుంది. మ్యాప్‌లో నీలి రంగు లైన్‌తో ఉన్నది ఎఫ్‌టీఎల్ పరిధిని సూచిస్తుంది. ఆ పక్కనే రెడ్ కలర్‌తో ఉన్నదే బఫర్‌జోన్.

## సంగారెడ్డి జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచిన అలయ్ బలయ్

**సంగారెడ్డి :** ఒకే రోజు ఆందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, ఃఖీు పార్టీల వేర్వేరు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడంతో జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగింది. తాడ్ దాన్ పల్లి వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో అలయ్ బలయ్, సంగుపేట వద్ద మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హజరయ్యారు. ఇరు పార్టీలు భారీ జనసమికరణకి ప్లాన్ వేసాయి. ప్రతి ఏడాది వేర్వేరు తేదీల్లో అలయ్ బలయ్ నిర్వహించే నేతలు, ఈ సారి ది ఒకే రోజు నిర్వహిస్తుండటంతో ఆందోల్ రాజకీయాలు వేడెక్కాయి.

## కోర్టు స్టే తెచ్చుకున్న ఆర్బీఎక్స్ ఇంటి యజమానులు

**హైదరాబాద్:** హైదరాబాద్ లో మా ఇళ్ళు కూల్చివేయవద్దు ఆర్బీఎక్స్ రాసిన ఇండ్ల యాజమానులు అంటూ కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేట లో మూసి పరివాహక ప్రా0తల్లో ఏ ఇంటి వద్ద చూసిన కోర్ట్ స్టే లే కనిపిస్తున్నాయి

## సాయిబాబా మరణం బాధాకరం

**హైదరాబాద్ :** జైలు నుండి విడుదల అయి స్వేచ్ఛ వాయువు పిల్చక ముందే సాయిబాబా మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సమాజ మార్పు కోసం హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సాయిబాబా. 10 మంది దోషులు తప్పించుకున్నా సరే ఒక నిర్దోషికి శిక్ష పడొద్దని న్యాయ సూత్రం ఉంది. జైలులో ఆయన దశాబ్ద కాలం బాధ అనుభవించారు. హాక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరం. శరీరం గాంధీ ఆసుపత్రికి డొనేట్ చేయడం గొప్ప విషయం. కేంద్రం అనుచివేత ధోరణితో వ్యవహరించిందని అన్నారు.

## కలెక్టరేట్‌లో జవాను ఆత్మహత్య

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ లో స్ట్రాంగ్ రూం వద్ద ఓ కానిస్టేబుల్ గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని ఎన్ జీ ఓస్ కాలనీకి చెందిన జీ.శ్రీనివాస్ ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ, కలెక్టర్ కార్యాలయంలోని ఉ20 స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. సాయంత్రం ఒక్క సారిగా ఫైర్ సౌండ్ రావడంతో అక్కడే వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఇమామ్ పాషా వచ్చి చూసే వరకు కానిస్టేబుల్ శరీరంలోకి బుల్లెట్ దిగి కుప్పకూలి పోయాడు. విషయం తెలిసిన జేసీ డేవిడ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫూసైడ్ కు గల కారణాలు తెలువదని డీఎస్పీ తిరుపతి తెలిపారు... మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

## టోల్ ప్లాజాలలో బారులు తీరిన వాహనాలు

**నల్గోండ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని హైదారాబాద్ - విజయవాడ హైవేపై వాహనాల రద్దీ కొనసాగుతుంది. దసరా పండుగ కోసం సొంత ఊర్లకు వెళ్లిన వారంతా.. తిరిగి హైదరాబాద్ కు ప్రయాణమవుతున్నారు. నిన్న మధ్యాహ్నం నుంచి హైదారాబాద్ వైపు వెళ్లే వాహనాల సంఖ్య అమాంతంగా పెరిగింది. ఉమ్మడి నల్లగొండ పరిధిలో..ఎన్హెచ్ 65 మీద ఉన్న ఉన్న కేతేపల్లి మండలలోని “కొర్లపహాడ్” టోల్ ప్లాజా.. చౌటుప్పల్ మండలంలోని “పంతంగి” టోల్ ప్లాజా దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతుంది. దీంతో.. రెండు టోల్ ప్లాజాల దగ్గర కిలో మీటరు మేర వాహనాలు బారులు తీరాయి. మరో వైపు.. హైదారాబాద్ - వరంగల్ హైవే పైనున్న బీబీనగర్ టోల్ ప్లాజా దగ్గర ట్రాఫిక్ బాగా పెరిగింది. నార్కట్ పల్లి- అద్దంకి హైవేపై ఉన్న మాడుగులపల్లి టోల్ గేట్ దగ్గర సైతం.. ట్రాఫిక్ పెరగడంతో.. వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

## మద్యం మత్తులో ఈత పందెం యువకుడిని కాపాడిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల :** ముస్తాబాద్ లో మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఈత పందెం వేసుకున్నారు. పెద్దమ్మ గుడి చెరువులో అవతలి ఒడ్డుకు ఎవరు తొందరగా చేరుతారోనని ఛాలెంజ్ విసురుకున్నారు. ఇద్దరు యువకులు మధ్యలో అలిసిపోయి వెనక్కి వచ్చేసారు. మరో యువకుడు సుమంత్ నాయక్ మధ్యలో ఇరుక్కొని బండరాయిని పట్టుకుని వుండిపోయాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు చెరువులోకి దిగి సుమంత్ ను కాపాడారు.

## అడవులకు పొగమంచు శోభ

**ఆదిలాబాద్ :** శీతాకాలం ఆరంభానికి సూచికగా ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం పూట పొగమంచు కమ్ముకొని కాశ్మీరాన్ని తలపిస్తోంది. ప్రకృతి అందాలకు ఆలవాలమైన జిల్లా వాతావరణంలో వచ్చే మార్పులతో మరింత సోయగాన్ని సంతరించుకుంటూ ప్రకృతి ప్రేమికులను పరవశింప జేస్తోంది. తలమడుగు మండలం బరంపూర్ కొండ పై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం? ఉదయం పొగమంచు కమ్మేయడం తో ఇలా ప్రకృతి రమణీయత ఉట్టిపడింది. చుట్టూ కొండలు.. పచ్చని పంటపొలాలు వాటి పై నుంచి పొగమంచు తెరలు తెరాలుగా కమ్ముకోవడంతో ఆహ్లాదం నెలకొంది. ఉదయం ఆలయాన్ని దర్శించుకున్న భక్తులను తన్మయులను చేసింది.

## బౌరంపేటలో తండ్రి కొడుకులపై వీధి కుక్కల దాడి

**మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ లో ఆదివారం రాత్రి పని మీద బయటకు వెళ్లిన కుమ్మరి మల్లయ్య కుమారుడిని తీసుకొని ఇంటికి వస్తుండగా వీధి కుక్కలు చేశాయి. నెల రోజుల క్రితం ఇదే గ్రామంలో బాలుడి పై కుక్కల దాడి మరవకముందే మరో సారి వీధి కుక్కల స్వైర విహారం చేయటం పై స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే వీధి కుక్కల బెడద లేకుండా చేయాలని కోరుతున్నారు.

## సికింద్రాబాద్ టెంపుల్ ఘటన నేపథ్యంలో రాజా సింగ్ హౌజ్ అరెస్ట్..

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటన నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ను పోలీసులు హౌజ్ అరెస్టు చేసారు. దాంతో అయన స్పందించారు. అందరి లీడర్లను సంఘటన స్థలానికి వెల్లనిస్తున్నారు. నన్నెందుకు హౌజ్ అరెస్ట్ చేస్తున్నారు..నేను మా కార్యకర్తలకు అండగా నిలబడాలనుకుంటున్నాను. ఈరోజు, రేపు హౌజ్ అరెస్ట్.. చేస్తారు ఇలా ఎన్ని రోజులు హౌజ్ అరెస్ట్ చేసి ఉంచుతారు. ఆ తర్వాత నైనా నేను సంఘటన స్థలానికి వెళ్తాను మా కార్యకర్తలకు అండగా నిలబడతాను. ఒక వర్గానికి చెందిన వ్యక్తి అమ్మవారిని తన్నుతూ గుడిని ధ్వంసం చేశాడు. ఆ వ్యక్తికి మరో ఇద్దరు వ్యక్తులు పైలెటింగ్ చేస్తున్నారు. సాధారణంగా ఇలాంటి సంఘటనలో వారిని అరెస్టు చేసిన తరువాత పోలీసుల నుండి ఒక రెగ్యులర్ స్టేట్మెంట్ వస్తుంది. గుడిని ధ్వంసం చేసిన వ్యక్తికి మానసిక పరిస్థితి బాగాలేదని పోలీసులు ఒక ప్రకటన విడుదల చేస్తారు. మరి మతిస్థిమితం లేని వ్యక్తికి కేవలం హిందూ దేవాలయాలు మాత్రమే ఎందుకు కనపడుతున్నాయని అయన ప్రశ్నించారు. కనీసం ఈ సంఘటనలోనైనా పోలీసుల నుండి ఇలాంటి స్టేట్మెంట్ రాదని కోరుకుంటున్నాను. మరో ఇద్దరు నిందలతో కూడా పరార్ లో ఉన్నారు వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు.

## ఆలయ దోషులను కఠినంగా శిక్షించాలి

**సికింద్రాబాద్ :** మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మోండా మార్కెట్ లోని కుమ్మరిగూడ లో గల ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ద్వంసం చేశారు. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలికి చేరుకొని ఆలయంలోకి వెళ్ళి పరిశీలించారు. పోలీసు అధికారులు, స్థానికులను ఘటన కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ద్వంసం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఓఒం తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కోరారు.

Printed , Publisher , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press , H.No. 2-42, Village : Jamidi Mdl. Ichoda Dist. Adilabad., State Telangana , Pin code – 504 307 ( T.S.) , TITLE CODE : TELTEL02020EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : republichindustan.rh@gmail.com , www.republichindustan.in ,